క్లుప్తంగా

అంజలి శనివారంలో రేపు గడప గడపకు

చింతపల్లిరూరల్: మండలంలో అంజలి శనివారం సచివాలయ పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొనున్నట్టు పేర్కొన్నారు. సర్పంచులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హెచ్‌ఎంగా గోపాలకృష్ణ



రాజవొమ్మంగి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా డి.వి.గోపాలకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాయవరం మండలం, సోమేశ్వరం జెడ్పీహెచ్‌ఎస్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. మండలంలోని జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా డి.రాజు బాధ్యతలు స్వీకరించారు. ఆయన తుని మండలం హంసవరం నుంచి వచ్చారు.

11న మండల సమావేశం

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 11న సర్వసభ్య సమావేశం జరగనున్నట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం 10.30గంటలకు ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

విత్తన శుద్ధిపై అవగాహన



చవిటిదిబ్బలులో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఏవో ఉషారాణి

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో మండల వ్యవసాయాకారి ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన శుద్ధి, యాజమాన్య పద్ధతిలో ప్రకృతి సాగు తదితర అంశాలపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని 30 మంది రైతులకు సంభంధించిన 25 ఎకరాల్లో యాజమాన్య పద్ధతిలో పొలంబడి ద్వారా వ్యవసాయం చేయడానికి ఎంపిక చేసిన పొలంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. వీఏఏలు, వీహెచ్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ఆందోళన

చింతూరు: స్థానిక జీసీసీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం జీసీసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి, నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జీసీసీలో అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు వెంకయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం



అనాథ ఆశ్రమంలో భోజనాలు వడ్డిస్తున్న దాతలు

అరకులోయ టౌన్: మండలంలోని యండపల్లివలస గ్రామంలోని నవజీవన్ అనాథాశ్రమంలో మైత్రిఇన్ నిర్వాహకులు బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని సుమారు 88 మంది అనాథులకు భోజన సదుపాయం కల్పించినట్టు నిర్వాహకులు తెలిపారు. సేవతోనే సంపూర్ణ ఆనందం కలుగుతుందన్నారు. దాతలు జంగారెడ్డి జమిందార్, గంగాధర్, సూర్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకుడు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సిన్

హుకుంపేట: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్టు పశువైద్యాధికారి డాక్టర్ కూడా చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పశు వైద్య ఆస్పత్రిలో ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

గిరిజనుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గడుగుపల్లిలో గిరిజనులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

కొయ్యూరు: గిరిజనుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఎం.మాకవరం సచివాలయం పరిధిలో పిట్టచలం, పనసలపాడులో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 150 గడపలను సందర్శించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన చేరిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, సర్పంచ్ కోడా చింతల్లి, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, మండల కన్వీనర్ బండి సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు, ప్రచార కమిటీ అధ్యక్షులు బాపూజీ, వనంబాబు, శేఖర్, ప్రసాద్, సర్పంచ్ సోమన్నదొర, నాయకులు సత్యనారాయణ, గంగాధర్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి

పెదబయలు: ప్రభుత్వం మారుమూల గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని కిముడుపల్లి పంచాయతీ గడుగుపల్లి, గాదేపల్లి, చిట్టగరువు, అరడగూడెం గ్రామాల్లో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 210 గడపలను సందర్శించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాడేరు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తోందన్ని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శివారు గ్రామాల్లో కూడా రోడ్లు, తాగునీరు తదితర పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. రహదారుల నిర్మాణంతో ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఇంటింటా ఎమ్మెల్యే వచ్చి పథకాలు అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకోవడం, అర్హులందరికీ పథకాలు మంజూరు చేయడం, సమస్యలు పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, ఎంపీడీవో పూర్ణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు, సర్పంచ్ కొర్రా శోభారాణి, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వంతాల శాంతి, నాయకులు సూరయ్య, అప్పారావు, తమ్మన్న, రాజారావు, కనకరాజు, నూకరాజు, జెసీఎస్ మండల కన్వీనర్ అజయ్‌కుమార్, చిక్కుడు సుధీర్, నాయుడు, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోడ్ల పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రామ్మూర్తి



దిగుడుపుట్టులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు

దుంబ్రిగుడ: మండలంలోని కోల్లాపుట్టు పంచాయతీ డెక్కపార్ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ రామ్మూర్తి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో గ్రామాలకు రహదారి మంజూరైనట్టు చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా డెక్కపార్ జంక్షన్ నుంచి వై.కోల్లాపుట్టు వరకు రూ.35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించనున్నట్టు చెప్పారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టులను ఆదేశించారు. వార్డు సభ్యుడు జగబందు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని దిగుడుపుట్టులో సీసీ రోడ్డు నిర్మాణానికి జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. దిగుడుపుట్టులో జిల్లా పరిషత్ నిధులతో రూ.4.25లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. అనంతరం గూడ పంచాయతీ గొచ్చరి గ్రామంలో ఎంపీ నిధులతో రూ.1.20లక్షలతో బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, సర్పంచ్‌లు సమిడ వెంకట పూర్ణిమ, కాకరి బొంజుబాబు, ఎంపీటీసీ సభ్యుడు కిలగడ సింహాచలం, నాయకులు అనిల్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు అప్పలనర్స

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని బుధవారం జరిగిన సీపీఎం నాయకుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్స మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరిపై ఉందన్నారు. విశాఖపట్నం కేంద్రంగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు శుక్రవారం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లా కార్యదర్శులు 24 గంటలు నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని, దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. పార్టీ చేపట్టనున్న కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు రామారావు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ అవసరం



మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి: బడి బయట పిల్లలపై (డ్రాపౌట్స్) ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన తన కార్యాలయంలో ఎంఈవో సూరారెడ్డి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తదతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 258 మంది డ్రాపౌట్స్ ఉన్నట్టు తెలిసిందన్నారు. సమీపంలోని ఉపాధ్యాయులతో కలిసి డ్రాపౌట్స్‌ను గుర్తించి వారిని వెంటనే బడిలో చేర్పించాలని కోరారు. ఈ మేరకు పిల్లల తల్లిదండ్రులకు కూడా అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.

అల్లూరికి ఘన నివాళి



అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సత్తిబాబు తదితరులు

అడ్డతీగల: మండల కేంద్రంలోని ఎఎస్‌ఆర్ కాలనీలో అల్లూరి జయంతి వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. అల్లూరి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. హెచ్‌ఎం ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



నినాదాలు చేస్తున్న మహిళలు

కొయ్యూరు: మండలంలోని కించెలిలో మహిళా సమాఖ్య సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విమల మాట్లాడుతూ గిరిజన మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవానీ మాట్లాడుతూ మహిళలందరూ చైతన్యవంతులు కావాలన్నారు. ఎర్రబొమ్మలి, రావణాపల్లి ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు, సత్యవేణి, నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం



రీసర్వేలో పాల్గొన్న సర్పంచ్ అప్పారావు, అధికారులు

అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీ చిప్పపల్లి రెవిన్యూ గుజ్జెలి గ్రామంలోని భూ రీసర్వేలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన రైతులకు మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వేలు చేపట్టడంతో గిరిజన రైతులు సంతోష పడుతున్నారు. భూమిపై హక్కు పత్రాలను జారీ చేసే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గిరిజనులకు అండగా ఉందన్నారు. వీడీడీ రామ్మూర్తి, వీఆర్వో కోటిబాబు, సర్వేయర్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరి నియామకంపై హర్షం



మాట్లాడుతున్న బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు రూరల్: బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి నియామకంపై పాడేరులో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. నాయకులు పరశురామరాజు, రాజారావు, శాంతికుమారి, కృష్ణారావు, ప్రభాకర్, వేమనబాబు, రామకృష్ణ, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలకు చెక్



దుంబ్రిగుడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి,జెడ్పీటీసీ జానకమ్మ,అధికారులు



హుకుంపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి



సొలభంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ హనుమంతరావు, అధికారులు గోవిందరాజులు, ఎంపీడీవో చంద్రశేఖరరావు



పాడేరులో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ త్రినాథనాయుడు, నాయకులు



తిమ్మాపురంలో మాట్లాడుతున్న తహసీల్దార్ తాతారావు



పాతకోటలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దుంబ్రిగుడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో విజయవంతంగా జరుగుతుంది. అధికార బృందాలు గ్రామాల్లో ఇంటింటా పర్యటించి సమస్యలను తెలుసుకోవడంతో పాటు అవసరమైన ధ్రువపత్రాల వివరాలను సేకరిస్తున్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సరిఫికెట్లను మంజూరు చేస్తున్నారు. దీంతో పాటు పలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అధికారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయన్నారు. ప్రభుత్వం కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తోందన్నారు. చెంతకే ప్రభుత్వ పాలన అందుతోందన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తోందన్నారు. దుంబ్రిగుడ మండలంలోని సొవ్వ, గసభ పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో ఉషారాణి, సర్పంచ్ సోయిత, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, నాయకులు సింహాచలం, గ్రామ సచివాలయ కన్వీనర్ గణపతి, నాయకులు మల్లేష్, అశోక్ కుమార్, వీవోపీఆర్డీ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి సద్దు, కన్వీనర్లు నర్సింగరావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించి, పలు సూచనలిచ్చారు. ఈవోపీఈఆర్డీ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: మండలంలోని డోకులూరు, గుత్తులపుట్టులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, తహసీల్దార్ వంజంగి త్రినాథనాయుడు, సర్పంచ్‌లు కుర్రబోయిన సన్నిబాబు, చిట్టిబాబు, గొల్లోరి నీలకంతం, సాగెని బాబురావు పడాల్, ఎంపీటీసీ సభ్యుడు దూసురి సన్యాసయ్య, నాయకుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని కొత్తపాలెం, బెన్నవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు, వైస్ ఎంపీపీ గోపినాయక్ శారద, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ వనగల సోమరత్నం, నాయకుడు బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కొత్తపాలెంలో 311 దరఖాస్తులకు గాను 141, బెన్నవరంలో 215 దరఖాస్తులకు గాను 63 దరఖాస్తులకు వివిధ ధ్రువపత్రాలు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు.

జి.మాడుగుల: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలకు అవసరమైన ధృవ పత్రాలను ఉచితంగా అందంచటానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసినట్టు మండల ప్రత్యేక అధికారి డీపీఆర్వో గోవిందరాజు, సర్పంచ్ ఐసరం హనుమంతరావు తెలిపారు. మండలంలో సొలభం, గడుతూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కె.పద్మ, మండల ప్రత్యేకాధికారి, డీపీఆర్వో గోవిందరాజులు, ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ కె.అప్పలస్వామి, సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, డీటీ మోహనరావు, సీడీపీవో సువర్ణమ్మ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ రవిశాస్త్రి, మండల కన్వీనర్ ఎల్ కళ్యాణం, పంచాయతీ ఉపాధ్యక్షుడు చిన్నయ్య, నాయకులు చిరంజీవి నాయుడు, మత్స్యకొండ బాబు తదితరులు పాల్గొన్నారు. సొలభం సచివాలయంలో పరిధిలో 363 మందికి, గడుతూరులో 340 మందికి వివిధ ధ్రువపత్రాలను అందజేసినట్టు అధికారులు తెలిపారు.

వై.రామవరం: మండలంలోని పాతకోటలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు సాదాల లక్ష్మి, సర్పంచ్ గొర్లె రేవతి, ఏపీవో ప్రకాశబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 171 మందికి ధ్రువపత్రాలు అందజేసినట్టు అధికారులు చెప్పారు.

రాజవొమ్మంగి: మండలంలోని లబ్బర్తి, తంటికొండలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు ఆగూరి శుభలక్ష్మి, మిరియాల సత్యవతి, మిరియాల గణలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, తహసీల్దార్ వై.వి.సుబ్రహమణ్యాచారి, ఎంపీటీసీ సభ్యుడు ఆవుగడ్డ నిర్మలదేవి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, డీటీ సత్యనారాయణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బొడ్డు వెంకట రమణ, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఏపీఎం ఆదినారాయణరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు బాలకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో 330 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్టు అధికారులు తెలిపారు.

గంగవరం: మండలంలోని జడేరు గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన 520 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కార్యక్రమంలో 651 దరఖాస్తులు అందగా, వీటిలో 520 మందికి పత్రాలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఎంపీడీవో బి.శ్రీని వాసులు, సర్పంచ్ మల్లికార్జున్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.వెంకటలక్ష్మి, ఆర్‌ఐ జిలానీ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కరణం వీర వెంకట సత్యనారాయణ, తహసీల్దార్ తాతారావు, ఎంపీడీవో రత్నారాజు, ఈవోపీఆర్డీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ ధ్రువపత్రాల కోసం 693 దరఖాస్తులు అందగా, 217 మందికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు.



లబ్బర్తిలో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తపాలెంలో విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ అనూషదేవి



జడేరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, తహసీల్దార్ శ్రీమన్నారాయణ

న్యాయం చేయాలని వినతి

దుంబ్రిగుడ: చాపరాయి జలవిహారి వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తన దుకాణాన్ని తొలగించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ పెద్దపాడు గ్రామానికి చెందిన పీటీజీ గిరిజనురాలు పాంగి రుక్మిణి సబ్ కలెక్టర్ అభిషేక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగమ్మను వివరణ కోరగా ప్రభుత్వ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేయకూడదని నిబంధనతో కూల్చివేయడం జరిగిందన్నారు. గిరిజన వ్యాపారుల దృష్టిలో పెట్టుకుని వారికి ప్రభుత్వం తరపున దుకాణాలు నిర్మించి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్టు పేర్కొన్నారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

సాక్షి, పాడేరు: ప్రైవేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నిరసిస్తూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ పలుచోట్ల పాక్షికంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోలేదు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యా సంస్థలు, కేజీబీవీ విద్యా సంస్థలు యథావిధిగా పనిచేశాయి. మన్యంలో ఏబీవీపీ చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది.

ఎం.మాకవరంలో నేడు గడప గడపకు

కొయ్యూరు: ఎం.మాకవరం సచివాలయం పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎం.మాకవరం, చింతలపూడి, గింజర్తిలో జరగనున్న కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరు కాని అధికారులపై కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఎంఈవోగా కృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ



ముంచంగిపుట్టు: మండల నూతన విద్యాశాఖ అధికారిగా కె.కృష్ణమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎంఈవో పనిచేసిన చెల్లయ్యను హుకుంపేట ఎంఈవోగా, డిఈవోగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎంఈవోడి బాధ్యతలు చేపట్టిన కృష్ణమూర్తికి సీఆర్‌పీలు గౌరిశంకర్,సురేష్, పలువురు ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.